అభివృద్ధి.. సంక్షేమానికి కృషి

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 18 : బంజారా సోదరుల సంక్షేమానికి, అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిధిలో నిర్వహించిన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బంజారా సోదర, సోదరీమణులందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల్లో పెద్ద ఎత్తున తనను ఆశీర్వదించి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, అరకాల భూపాల్‌రెడ్డి, రవినాయక్, అనిల్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, ధన లక్ష్మీరాజు, అర్కల కామేశ్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, గడ్డమీది లక్ష్మణ్, మేకల రవీందర్‌రెడ్డి, జటావత్ శ్రీనునాయక్, జటావత్ రవినాయక్, మాచర్ల అవినాశ్, వీర రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

● ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

నిరంతరం పేదలకు అండగా..

కందుకూరు, ఫిబ్రవరి 18 : నిరంతరం పేదలకు అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. దెబ్బడగూడ గ్రామానికి చెందిన కీర్తనకు మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌వోసీ లెటర్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవడానికి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, మంగలి రమేశ్ నాయీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దెబ్బడగూడ గ్రామానికి చెందిన బాధితులకు ఎల్‌వోసీ లెటర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఎన్టీఆర్‌నగర్‌ను రెగ్యులరైజ్ చేయాలి

ఆర్కేపురం, ఫిబ్రవరి 18 : నాలుగు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని ఎన్టీఆర్‌నగర్ రెగ్యులరైజేషన్ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రోగ్రెసివ్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ సభ్యులు కోరారు. ఎన్టీఆర్‌నగర్‌ను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2017లో మాజీ సీఎం కేసీఆర్ ఎన్టీఆర్‌నగర్‌కు వచ్చి 45 రోజుల్లో ఎన్టీఆర్‌నగర్‌ను రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. కానీ, సమస్య పరిష్కారం కాలేదన్నారు. గతంలో కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్టీఆర్‌నగర్‌ను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నదంటూ.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎన్టీఆర్‌నగర్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి, సీఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్‌తోపాటు పలు రెవెన్యూ విభాగం అధికారులకు వేరు వేరుగా వినతి పత్రాలు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి జి.వి.సోమేశ్వర్‌రావు, ఎన్టీఆర్‌నగర్ నాయకులు ఎస్‌కే మహ్మద్, జహంగీర్, నిర్మలారెడ్డి, ఫరీద్ పాషా, అల్లావుద్దీన్ పటేల్, షఫీ, ఇస్మాయిల్, డాకియార్ నాయక్ తదితరులు ఉన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సునీతా రెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 18: యువత మత్తుకు దూరంగా ఉండాలని మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి తెలిపారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓమర్ ఫక్షన్‌హాల్‌లో ఇస్లాహి ముషాయిరా కమిటీ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలతో కలిగే నష్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. యువకులు మత్తుకు బానిసలుగా మారినట్లు గుర్తిస్తే తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించాలన్నారు. పద్ధతి మార్చుకోకుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మెడికల్ షాపు యజమానులు కూడా డాక్టర్ రాసే మందులు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఉమామహేశ్వర్, బాలాపూర్ ఇన్‌స్పక్టర్ వెంకట్ రెడ్డి, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువా రెడ్డి, ఇస్లాహి ముషయిరా కమిటీ ప్రతినిధులు ఓమర్, జల్‌పల్లి చైర్మన్ అబ్దుల్లా, ఉమర్ బామ్, యూసూప్ పటేల్, శంషాద్దీన్ తదితరులు ఉన్నారు.

కొత్తపేటలో నిర్మిస్తున్న టిమ్స్ ఆస్పత్రి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

అందుబాటులోకి తేవాలి

● టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18: కొత్తపేటలో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. కొత్తపేట గడ్డిఅన్నారం మార్కెట్ స్థలంలో నిర్మిస్తున్న టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి.. మాట్లాడారు. అధునాతన ఆస్పత్రిలో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆస్పత్రితో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పోలీస్‌స్టేషన్, పార్కు, సబ్‌స్టేషన్, వాటర్ రిజర్వాయర్, ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో దేవాలయం, మజీద్ నిర్మాణం కూడా చేయిస్తున్నామని, రోగి సహాయకుల కోసం మరో ఐదు అంతస్తుల భవనాన్ని కూడా నిర్మిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు, భద్రతను పాటిస్తూ చేపట్టాలని సుధీర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజారెడ్డి, తూర్పాటి చిరంజీవి, మధుసాగర్, కిరణ్, బంటి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ప్రీతమ్‌కుమార్

మన్సూరాబాద్, ఫిబ్రవరి 18: బీసీ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నాగోల్‌కు చెందిన నీజీ. ప్రీతమ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నాగోల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రీతమ్‌కుమార్ మాట్లాడుతూ.. బీసీ కులాలకు చెందిన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

ఆర్కేపురం, ఫిబ్రవరి 18 : సమాజంలో విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని, ఆ దిశగా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, సహజ ఫౌండేషన్ చైర్మన్ శైలజ తెలిపారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని శ్రీ త్రివేణి పాఠశాల పదో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై శ్రీ త్రివేణి విద్యా సంస్థల చైర్మన్ చైర్మన్ కె.గోవర్ధన్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. సమయం చాలా విలువైందని.. సమయాన్ని వృథా చేయకుండా అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రవి కుమార్, డైరెక్టర్ సునీల్, యోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

దాతల సహకారంతోనే ఆలయం అభివృద్ధి

చంపాపేట, ఫిబ్రవరి 18: దాతల సహకారంతోనే కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి తెలిపారు. ఇటీవల ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం దాతలు బసిగూడెం సుజాతాజంగారెడ్డి, నల్ల సుమితారఘుమారెడ్డి అందజేసిన రూ.4.50లక్షలతో రేకుల షెడ్డు, వేగేశ్న ఫౌండేషన్ రాజు అందజేసిన రూ.17లక్షలతో ఆర్ఓ వాటర్ ప్లాంట్, ఎండోమెంట్ విభాగం సాంక్షన్ చేసిన రూ.42లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస శర్మ, ఆలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాతలు బసిగూడెం జంగారెడ్డి, నల్ల రఘుమారెడ్డి, వేగేశ్న పౌండేషన్ రాజు, గార్లపాటి పురుషోత్తం, మంచుకొండ సురేందర్ గుప్తా, ఆలయ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, చాతిరి మధుసాగర్, బీసుకుంట్ల సతీశ్‌గౌడ్, మేక సురేందర్ రెడ్డి, బబ్బురి ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శైలజ, సురేశ్‌గౌడ్, మేకల యాదగిరి, చీర తిరుమలేశ్, బిల్లకంటి కిరణ్‌కుమార్, ఆలయ అర్చకులు పి.శంకర్ శర్మ, అనంత రామశర్మ, అంబ ప్రసాద్, సంతోష్ శర్మ, ఆలయ సిబ్బంది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో చేపట్టిన పలు నిర్మాణాలను ప్రారంభిస్తున్న నేతలు

మెరిట్ స్కాలర్‌షిప్స్ చెక్కులను అందుకుంటున్న హయత్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, చిత్రంలో అధ్యాపకుడు హేమచందర్

సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

సామాజిక సేవలో మలబార్..

హయత్‌నగర్/ఆర్కేపురం, ఫిబ్రవరి 18: ప్రతి ఏడాది మలబార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎంపీ అహ్మద్ సౌజన్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రతిభను కనబరుస్తున్న పేద విద్యార్థులకు అందజేసే మెరిట్స్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన హయత్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు మోక్షిత, నిఖితాంజలి, బిస్మ, శివారి, చాందినులకు రూ.8వేలు, ముస్కాన్ విద్యార్థినికి రూ.10 వేలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీదేవి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 50మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. రామంతాపూర్‌లోని వై.లింగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మేయర్‌పావనిరెడ్డి, మలబార్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ గౌతమ్, మార్కెటింగ్ మేనేజర్స్ సంతోష్, నాగరాజు చేతుల మీదుగా రాజనీతి శాస్త్రం అధ్యాపకుడు హేమచందర్‌తో కలిసి విద్యార్థినులు మెరిట్ స్కాలర్‌షిప్స్‌ను అందుకున్నారు. పేద విద్యార్థుల ఆర్థిక చేయూతను అందించిన మలబార్ చారిటబుల్ ట్రస్టు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ హైదరాబాద్ జోనల్ హెడ్ మహమ్మద్ షరీజ్, ఏఎస్‌రావు నగర్ స్టోర్ హెడ్ షిహాబు, దిల్‌సుఖ్‌నగర్ స్టోర్ హెడ్ రదీష్, హబ్సిగూడ స్టోర్ హెడ్ మహమ్మద్ సోఫీ, మలబార్ గ్రూప్ మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీలో పాల్గొన్న హరీశ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గట్ల రవీంద్ర

సమాజ సేవే లక్ష్యం..

ఆర్కేపురం, ఫిబ్రవరి 18: సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హయత్‌నగర్-320 పనిచేస్తోందని డిస్ట్రిక్ట్ గవర్నర్ హరీశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ హయత్‌నగర్ 320 ఆధ్వర్యంలో శంఖేశ్వర్ బజార్ ఎక్స్ రోడ్డు, సరూర్‌నగర్ పర్మినెంట్ ప్రాజెక్టు వద్ద ఉచితంగా కట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ హయత్‌నగర్ ఎమ్.ఎస్.రెడ్డి ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 200 పైగా ఉచితంగా కాట్రాక్ట్ ఆపరేషన్స్ చేయడంతో పాటు కళ్లద్దాలు అందజేశామని చెప్పారు. అదే విధంగా అష్టలక్ష్మి దేవాలయం, భవానీ శంకర్ ఆలయం సౌజన్యంతో పేదలకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, పీడీజీ గార్లపాటి జితేందర్ కుమార్, జెడ్.సి.డాక్టర్.పెండెం కృష్ణ కుమార్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ గట్ల రవీంద్ర, భార్గవ్‌రాజు, శంకర్, పూర్ణచందర్, విజయలక్ష్మి, గట్ల భావన, శైలజ, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఎమ్మెల్యేకు వినతి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 18: ఇరుకు రోడ్డులో ప్రైవేట్ స్కూల్ పెట్టకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ 9వ డివిజన్ అధ్యక్షుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నందిహిల్స్ కాలనీవాసులు ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డును సైతం ఆక్రమించుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపట్టారని వివరించారు. రోడ్డును మూసి వేసి నిర్మాణం చేపడుతున్నారని.. దీంతో కాలనీల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. కాలనీవాసులు విజ్ఞప్తి మేరకు డీఈవో, ఎంఈవోకు ఎమ్మెల్యే ఫోన్ చేసి కాలనీవాసులు ఫిర్యాదు మేరకు స్కూల్ నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు. స్కూల్‌కు అనుమతి ఇవ్వకూడదన్నారు. ఇంటి నిర్మాణం చేసి స్కూల్ ఎలా పెడుతున్నారన్నారు. వజీర్ అనే వ్యక్తి స్కూల్‌కు అగ్రిమెంట్ చేసుకున్నట్లు వివరించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, ఫిబ్రవరి 18: శిల్పారామంలో నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉప్పల్ శిల్పారామంలో చిన్నారుల సంగీత విభావరి ఆకట్టుకుంది. బీజీబీ లెర్నింగ్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. సంగీతం, పియానో, కీ బోర్డు, గిటార్, వీణ, తదితర సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు చేపట్టారు. వీటితోపాటు భగవద్గీత శ్లోకాలు నిర్వహించారు. శిక్షణ పొందుతున్న కళాకారులను ప్రోత్సహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు కళాకారులు, సందర్శకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

హయత్‌నగర్, ఫిబ్రవరి 18: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వివిధ ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను కాలనీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లోని ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో చేతన ఆస్పత్రి ఆధ్వర్యంలో, అరుణోదయ కాలనీ, బీడీఎల్ కాలనీల్లో సేవా భారతి ఆధ్వర్యంలో ఉచిత కంటి, చెవి వైద్య శిబిరాలను వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కళ్లెం శంకర్‌రెడ్డి, డాక్టర్ శ్రీదేవి, అరుణోదయ కాలనీ అధ్యక్షుడు గుజ్జ జగన్మోహన్‌రెడ్డి, బీడీఎల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సుధీర్‌రెడ్డి, ఆర్టీసీ మజ్దూర్ కాలనీ అధ్యక్షుడు సూర్య, సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహ చారి, రామకృష్ణ, అజ్జు, నర్సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తిరుమలేశ్, లక్ష్మణ్, రమేశ్ రుద్ర, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

24న ఉచిత వైద్య శిబిరం..

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18: మల్లారెడ్డి సేవా ట్రస్ట్ సహకారంతో సన్‌షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శరణ్ అక ప్రకటనలో తెలిపారు. మోహన్‌నగర్ కమర్షియల్ టాక్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఫిబ్రవరి 24న శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం..

చంపాపేట, ఫిబ్రవరి 18: రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్న యువసేన అధ్యక్షుడు రఘు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చంపాపేట గాంధీబొమ్మ చౌరస్తా సమీపంలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో రఘు ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం బ్లెడ్ సెంటర్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీశైలం, అక్విల్ చందు, భరత్, శ్రీకాంత్, శంకర్ యాదవ్, వినోద్, వెంకటేశ్, సర్వేశ్‌గౌడ్, చింటూ, సతీశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం..

కందుకూరు, ఫిబ్రవరి 18 : పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నట్లు మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్ తెలిపారు. ఆదివారం లేమూరు గ్రామంలో ఆరెంజ్ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ జర్నలిస్తు నరేందర్, ఢిల్లీ బాల కృష్ణ, రాణాప్రతిప్‌రెడ్డి, ఢిల్లీ గణేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చంపాపేటలో రక్తదానం చేస్తున్న యువకులు

లేమూరులో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న గ్రామస్తులు

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

ఉప్పల్, ఫిబ్రవరి 18: ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిలుకానగర్‌లో మల్లారెడ్డి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, బీఆర్ఎస్‌పార్టీ యువ నాయకుడు డా.సీహెచ్.భద్రారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.

పద్మానగర్ కాలనీ నూతన కార్యవర్గం

చంపాపేట, ఫిబ్రవరి 18: సమష్టి నిర్ణయంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని పద్మానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు కుంభం జయవర్ధన్‌రెడ్డి తెలిపారు. చంపాపేట డివిజన్ పరిధి పద్మానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా కుంభం జయవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బండా సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా రామకృష్ణారావు, కార్యదర్శులుగా ఉపేందర్‌రెడ్డి, దుగ్గి యాదయ్య గుప్తా, కార్యవర్గ సభ్యులు మహిపాల్‌రెడ్డి, వంశీరావు, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ప్రకాశ్, డి.వాసు, డి.వెంకటయ్య ఎన్నికయ్యారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU
I.A.No. 102/2020
IN
O.S.No. 41/2020

Between:
Nissankararao Sailaja ...Petitioner/Plaintiff
AND
1.Koduru Seshu and 3 Others ...Respondents/Defendants

To
R.4 Pandalaneni Rani, W/o. Late Sekhar, Hindu, Aged about 52 years, R/o. D.No. 27/260, Old Ramannapeta, Machilipatnam, Krishna District.

పై **I.A.No. 102/2020 in O.S.No. 41/2020**లో రెస్పాండెంట్ నెం.4 అయిన మీకు నోటీసు నిమిత్తం ది.04-04-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది.04-04-2024న ఉదయం గం.10-30లకు స్వయముగా గాని, లేక వారి వకీలు ద్వారా గారి పై తెల్పిన కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 04-04-2024న
ఉయ్యూరు
ది. 8-02-2024

ఇట్లు : టి. చంటిబాబు, అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.
సెల్ నెం. 9393534130

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU
O.S.No. 41/2020

Between:
Nissankararao Sailaja ...Plaintiff
AND
1.Koduru Seshu and 3 Others ...Defendants

To
D.4 Pandalaneni Rani, W/o. Late Sekhar, Hindu, Aged about 52 years, R/o. D.No. 27/260, Old Ramannapeta, Machilipatnam, Krishna District.

పై **O.S.No. 41/2020**లో డిఫెండెంట్ నెం.4 అయిన మీకు నోటీసు నిమిత్తం ది.04-04-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది.04-04-2024న ఉదయం గం.10-30లకు స్వయముగా గాని, లేక వారి వకీలు ద్వారా గారి పై తెల్పిన కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 04-04-2024న
ఉయ్యూరు
ది. 8-02-2024

ఇట్లు : టి. చంటిబాబు,
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.
సెల్ నెం. 9393534130